
అధికారులు, కాలనీల ప్రతినిధులతో డిప్యూటీ కమిషనర్ శైలజ

డెంగీ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

సైదాబాద్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): దోమల వల్ల వ్యాప్తి చెందే డెంగీ, విష జ్వరాలపై వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ సర్కిల్-7 డిప్యూటీ కమిషనర్ శైలజ సూచించారు. బుధవారం సుబ్రహ్మణ్యం నగర్ కాలనీలోని బస్తీ దవాఖానాను ఆమె వివిధ విభా గాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులను అందిస్తున్న వైద్యసేవలను ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వస్తున్న రోగుల్లో జ్వర పీడితులు ఎంత మంది ఉంటున్నారు?వారికి పరీక్షలు చేస్తున్నారా అని తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలం ది ం చాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీఎల్ రత్నమ్మ, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భరత్‌నగర్-1 బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి


బస్తీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

కొత్తపేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కొత్తపేట డివిజన్‌లోని భరత్‌నగర్ -1 బస్తీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నీటి సరఫరా మెరుగుపర్చేందుకు జలమండలి అధికారులతో మాట్లాడతానని అన్నారు. కాలనీలో కమ్యూనిటీహాల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.


పదోన్నతిపై వెళ్తున్న డీఎస్ఓ మనోహర్‌కుమార్ రాథోడ్‌ను సన్మానిస్తున్న జిల్లా రేషన్ డీలర్ల సంఘం నేతల

జాయింట్ కమిషనర్‌కు రేషన్ డీలర్ల సత్కారం

చంపాపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా పౌర సరఫరాలశాఖ డీఎస్ఓ మనోహర్‌కుమార్ రాథోడ్ రాష్ట్ర సివిల్ సప్లై హైదరాబాద్ జాయింట్ కమిషనర్‌గా పదోన్నతిపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కొక్కొండ వైకుంఠంగుప్తా ఆధ్వర్యంలో డీలర్లు కలిసి ఘనంగా సన్మానించారు. అదే విధంగా జిల్లా రూరల్ పౌర సరఫరాలశాఖ ఏఎస్ఓగా బదిలీపై విచ్చేసిన గంప శ్రీనివాస్‌ను వారు ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం సీనియర్ రేషన్ డీలర్లు కొక్కొండ సూర్యప్రకాష్ గుప్తా, తీగుళ్ల యాదగిరి, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గడ్డం మల్లికార్జున్‌గౌడ్, రమేష్ గుప్తా, రాజశేఖర్, వివేక్, సంపత్‌కుమార్, కృష్ణారెడ్డి, రాంప్రకాష్‌రెడ్డి, ఉపేందర్, పవన్, రవి ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ గుమ్మకొండ రజినీ విఠల్‌రెడ్డి

ఘనంగా విద్యార్థి సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

చంపాపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్ సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్‌లో బుధవారం నూతనంగా ఎన్నికైన విద్యార్థి సంఘం ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో రహస్య బ్యాలెట్ విధానంలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించి ఓట్లను లెక్కించి విజేతలను ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ గుమ్మకొండ రజినీ విఠల్‌రెడ్డి హాజరై ఎన్నికల్లో గెలుపొందిన విజేతలకు బ్యాడ్జీలు, క్యాప్‌లను బహూకరించి వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. నాగార్జున విద్యాసంస్థల అకాడమిక్ డీన్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ విజయకుమార్‌రావు, ఇన్‌చార్జీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్‌పై తహసీల్దార్‌కు ఫిర్యాదు

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): లీజు గడువు పూర్తయినా అక్రమంగా కొనసాగిస్తున్న స్టోన్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నేతలు బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ రవీందర్‌దత్‌కు ఫిర్యాదు చేశారు. మండల పరిధి గౌరెల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న జనప్రియ ఇంజనీర్ సిండికేట్ క్రషర్ లీజు గడువు 2011 సంవత్సరంలోనే ముగిసిందని తహసీల్దార్‌కు తెలియజేశారు. గడువు పూర్తయినప్పటికీ సదరు క్రషర్ నిర్వాహకులు అక్కడ కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. వెంటనే అక్కడి ప్రభుత్వ భూమి అయిన 7 ఎకరాల 20 గుంటలను స్వాధీనం చేసుకుని సదరు క్రషర్ నిర్వాహకులకు జరిమానా విధించి చట్టపరమైనా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు గ్యార మల్లేష్, చిత్రం కృష్ణ, చెంచల ధన్‌రాజ్ చిరంజీవి తదితరులు ఉన్నారు.

క్రాంతి హిల్స్ కాలనీ సంఘం నూతన కమిటీ ఎన్నిక


క్రాంతి హిల్స్ కాలనీ సంఘం నూతన కమిటీ సభ్యులు

వనస్థలిపురం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం డివిజన్ క్రాంతి హిల్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన గౌరవ అధ్యక్షుడిగా సీ.యాదగిరి రెడ్డి, సలహాదారుడిగా ఎస్.ఆనంద్ రెడ్డి, బి.రవీందర్ రెడ్డి, జినా గేశ్వర్ రావు, అధ్యక్షుడిగా బద్దం రామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.వెంకట్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా హాజి ముస్తఫా అలీ, బి.గాలయ్య, కోశాధికారిగా వి.మనోహర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కె.రామ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, న్యాయ సలహాదారుడిగా సీహెచ్.ధనుంజయ్య, కార్యవర్గ సభ్యులుగా లచ్చిరెడ్డి, శశివర్ధన్ రెడ్డిలు ఎన్నికయ్యారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.



వనస్థలిపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలోని పార్కు అభివృద్ధి పనుల్లో భాగంగా బోర్ వేసే పనులను బుధవారం ప్రారంభించారు. వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి. కాలనీవాసులు ప్రేమ్, నర్సిరెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. - వనస్థలిపురం, ఆగస్టు28(ఆంధ్రజ్యోతి)

చెరువులను మింగి.. బిల్డింగ్‌లు కట్టేశారు!

- చేపల, మద్దెలకుంట చెరువులపై హైడ్రాకు ఫిర్యాదుల వెల్లువలు
- ఈ చెరువులను ఎంపీ హోదాలో గతంలోనే సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

హస్తినాపురం, చంపాపేట డివిజన్లలో ఆక్రమణలకు గురైన రెండు చెరువులపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదులు చేశారు. విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. చంపాపేట డివిజన్ బైరామల్‌గూడలోని సర్వే నంబర్ 16లో 6.25 ఎకరాలలో మద్దెలకుంట చెరువు ఉంది. ఇందులో రెండు ఎకరాల మేరకు ఆక్రమణకు గురైంది. చెరువు చుట్టూ ఎవరికి తోచిన విధంగా వారు స్థలాన్ని కబ్జా చేశారు.

- చంపాపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి)


హస్తినాపురం డివిజన్‌లో నేడు చేపలచెరువు స్థానంలో వెలిసిన వందనపురి కాలనీ

హస్తినాపురం డివిజన్ భూపేష్‌గుప్తానగర్ కాలనీ సమీపంలోని కర్మన్‌ఘాట్ గ్రామం సర్వే నెంబర్ 58/పిలో చేపల చెరువు(నూర్ఖాన్‌కుంట)సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. ప్రస్తుతం చెరువు ఆనవాళ్లు కంటికి కనిపించకుండా పోయింది. చెరువు స్థానంలో వందనపురి కాలనీగా ఏర్పడి బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. 1996 ఆగస్టు నెలలో కొందరు అక్రమార్కులు చెరువు పూడ్చివేతకు పూనుకుంటే భగత్‌సింగ్ యూత్ సంఘం వారు ఫిర్యాదు చేయడంతో అప్పటి కలెక్టర్ సతీష్‌చంద్ర చెరువు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేపల చెరువులో పూడికతీత పనుల కోసం 2002 ఆగస్టులో ఎల్బీనగర్ మున్సిపాలిటీ కమిషనర్ బహిరంగ వేలం కోసం పత్రికా ప్రకటన ఇచ్చారు. చేపల చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతం నుంచి 5బోర్లు డ్రిల్లింగ్ చేసి సమీపంలోని భూపేష్‌గుప్తానగర్ కాలనీ పరిసర ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాలని 2005 ఆగస్టులో ఎల్బీనగర్ మున్సిపాలిటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చివరకు అక్రమార్కులు గత 15 ఏళ్లుగా విడతల వారీగా చెరువును కబ్జా చేస్తూ చెరువు ఆనవాళ్లు రెవెన్యూ రికార్డుల్లో లేకుండా చేశారు. చెరువును ప్లాట్లుగా మార్చేశారు. నేడు అక్కడ బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. హైడ్రాకు ఫిర్యాదులు వెలుతుండటంతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది.

చర్యలు తీసుకోవాలని 2021లోనే ఆదేశించిన రేవంత్ రెడ్డి..!

మల్కాజిగిరి ఎంపీ ఉన్న సమయంలో 2021లో సీఎం రేవంత్‌రెడ్డి బైరామల్‌గూడలోని మద్దెలకుంట చెరువు, హస్తినాపురం డివిజన్‌లోని చేపల చెరువును సందర్శించారు. చెరువుల అన్యాక్రాంతంపై చర్యలు చేపట్టాలని ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఆయన మాటలను నాటి అధికారులు పెడచెవిన పెట్టారు. కబ్జాకు గురైన అంగుళం స్థలాన్ని కూడా వారు కాపాడలేక పోయారు. నేడు సీఎం హైడ్రాను ఏర్పాటు చేయడంతో కబ్జారాయుళ్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.


హస్తినాపురం డివిజన్‌లోని చేపలచెరువును నాడు ఎంపీ హోదాలో పరిశీలిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

600 గజాల పార్కు స్థలం కబ్జా చేశారని...

ప్రైవేట్ పాఠశాలపై 'హైడ్రా'కు ఫిర్యాదు


హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ నరసింహారెడ్డి

హయత్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ ఏరియాలోని రాజరాజేశ్వరినగర్ కాలనీలోని 600 గజాల పార్కు స్థలాన్ని అక్షర స్కూల్ యాజమాన్యం కబ్జా చేసి ఆట స్థలంగా వాడుతుందని బుధవారం మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో కూడా ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని నరసింహారెడ్డి కమిషనర్‌కు వివరించారు. తన డివిజన్‌లోని హయత్‌నగర్ ప్రాంతంలో అనేక పార్కు స్థలాలు కబ్జాకు గురి అయ్యాయని, దీంతో ఆయా కాలనీవాసులకు ఆట స్థలాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హైడ్రా అధికారులు చొరవ తీసుకుని కోట్ల రూపాయల విలువ చేసే పార్కులను రక్షించాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మాధవరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, కిరన్‌రెడ్డి, యాదగిరితో పాటు పలువురు ఉన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ


రాగన్నగూడలో విద్యార్థులకు బస్సు పాసులను అందజేస్తున్న కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్

హయత్ నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. పేద విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం అవస రమని పాసులు ఇస్తున్నామన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప, సిబ్బంది వెంకట్‌రెడ్డి, నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



చాదర్‌ఘాట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శాలివాహన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మలక్‌పేట యశోదా ఆసుపత్రి వైద్య సిబ్బంది శిబిరంలో ఈసీజీ, 2డీ ఈకో, డెంటల్, కంటి, మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. ఆక్యుప్రెషర్ ద్వారా నరాలకు సంబంధించిన చికిత్స నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసగుప్తా, కార్యదర్శి రవిగౌడ్, కోశాధికారి విష్ణు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చంపాపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి):అంటు వ్యాధులు సోకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ సుజాతానాయక్ కోరారు. హస్తినాపురం డివిజన్ శివసాయినగర్‌కాలనీలో బుధవారం కార్పొరేటర్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రహదారులతో పాటు పలు మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అనారోగ్యంకు గురైతే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని కోరారు. నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ఫతుల్లాగూడ చెరువు ఎఫ్‌టీఎల్‌తో మా ప్లాట్లకు సంబంధం లేదు

- హైడ్రాకు తప్పుడు ఫిర్యాదు ఇచ్చారు
- సమగ్ర సర్వే చేసి న్యాయం చేయండి
- 125 సర్వే నంబర్ ప్లాట్ల యజమానులు


అధికారులు ఇచ్చిన రిపోర్టును చూపిస్తున్న ప్లాట్ల యజమానులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారం సర్వే నంబర్ 125లోని ప్లాట్లు ఫతుల్లాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధం లేదని ప్లాట్ల బాధితులు తెలిపారు. సదరు సర్వే నంబర్‌లోని 36 ప్లాట్లు ఫతుల్లాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తాయని హైడ్రాకు కొంతమంది తప్పుడు సమాచారం ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్లాట్ల బాధితులు మీడియాతో మాట్లాడారు. ఉప్పల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 36లో ఫతుల్లాగూడ చెరువు ఉంటుందని, దాని పక్కనే అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 125 ఉంటుందన్నారు. అయితే, 30 ఏళ్ల కిందటే సుమారు 1 ఎకరాల 36 గుంటల్లో తామంతా ప్లాట్లు కొనుగోలు చేశామని తెలిపారు. ఫతుల్లాగూడకు చెందిన కొందరు కావాలనే అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ ప్లాట్లు కూడా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని వస్తాయని తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోకి 125 సర్వే నంబర్ రాదని అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ అధికారులు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. హైడ్రా అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి ఏదైనా నిర్ణయం తీసుకోవాలని కోరారు. తప్పుడు ఫిర్యాదులను నమ్మవద్దని తెలిపారు. తమ పిల్లల భవిష్యత్ కోసం 30 ఏళ్ల క్రితం ప్లాట్లను కొనుగోలు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. మరో సారి సర్వే నిర్వహించిన 30 కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: డీసీ


అంటువ్యాధుల నివారణ చర్యలను పర్యవేక్షిస్తున్న డీసీ

వనస్థలిపురం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): అంటు వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలనీ హయత్ నగర్ సర్కిల్-3 డిప్యూటీ కమిషనర్ (డీసీ) తిప్పర్తి యాదయ్య అన్నారు. హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని బీఎన్ రెడ్డినగర్, మన్సూరాబాద్, నాగోల్, హయత్ నగర్ డివిజన్ లలో బుధవారం ఆయన అంటువ్యాధులు అరికట్టేందుకు అత్యవసర చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డీసీ తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ, అంటువా ధులకు కారణమైన దోమలు నివారణకు కాలనీవాసులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఎంటమాలజీ విభాగం సిబ్బంది అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు దోమల నివారణ కోసం ఫాగింగ్ ప్రకియను నిరంతరం కొనసాగించాలని, చాలా రోజులుగా నిల్వచేసిన నీటిలో టెమోఫస్‌ను వేయాలని సూచించారు. కాలనీవాసులు నిరంతరం తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని అంటువ్యాధులను నివారించాలనీ ఆయన కోరారు. అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు


పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్

హయత్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం దివ్యాంగుల హక్కుల పోరాట సమితి పతాకాన్ని ఎగుర వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమండ్ల గోవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులపై చిన్న చూపు చూస్తున్నదన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే రూ. 6 వేల పెన్షన్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ ఈ హామీని నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల మంది దివ్యాంగులకు ఓట్లు ఉన్నా ఒక్క అసెంబ్లీ సీటు కూడా వారికి కేటాయించలేదని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దివ్యాం గుల కోటా కింద సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కేటాయించాలన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని ప్రభుత్వ ఉద్యోగి మృతి

సైదాబాద్ , ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న ప్రభుత్వ ఉద్యోగిని వేగం వచ్చిన ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై మృతి చెందాడు. ఎస్‌బీహెచ్ కాలనీలో నివాసముండే టి. బాబా దయాకర్‌జీ(60) కొంగరకలాన్‌లోని అర్బన్ ల్యాండ్ సీలింగ్ కార్యాలయంలో సర్వే ఇన్‌స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి డ్యూటీ ముగించుకుని ఇంటి తిరిగి వస్తూ గడ్డిఅన్నారం ప్రధాన రహదారి దాటుతున్నాడు. ఇంతలో వేగంగా వచ్చిన ఆటో అతడిని ఢీకొట్టి అప కుండా వెళ్లిపోయింది. స్థానికులు సమాచారమందించడంతో కుటుంబసభ్యులు వెంటనే ఘటనా స్థలానికి వచ్చి సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సైదాబాద్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అష్టలక్ష్మీ ఆలయ అన్నప్రసాద శాల ర్యాంపు ప్రారంభం


అన్నప్రసాద శాల ర్యాంపును ప్రారంభిస్తున్న జై శంకర్ బాల గోపాల్, ఎమ్మెల్సీ దయానంద్

ఎల్బీనగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఆర్‌కే పురం వాసవీకాలనీలోని శ్రీ అష్టలక్ష్మీ దేవాలయం లోని అన్నప్రసాద శాఖ ర్యాంపును కంచికామకోటి పీఠం ధర్మాధికారి శ్రీమాన్ జైశంకర్‌బాలగోపాల్ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. అష్టలక్ష్మీ అక్షయ ట్రస్ట్ మొదటి అంతస్తు ర్యాంపును గౌరిశెట్టి లీ లావతి జ్ఞాపకార్థం గౌరిశెట్టి చంద్రశేఖర్ కుటుంబ స భ్యులు నిర్మించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాధధీరజ్‌రెడ్డి, నరసింహ గుప్తా, ఆలయ చైర్మన్ సోమా సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, ఫౌండర్ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా, మాజీ చైర్మన్ మేడమ్ సుధాకర్‌గుప్తా పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేయాలి


మాసబ్ చెరువును సందర్శించిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ

హయత్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మాసబ్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డిని చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి ఆదేశించారు. బుధవారం ఆమె స్థానిక కౌన్సిలర్లతో కలిసి మాసబ్ చెరువును సందర్శించారు. గతేడాదికంటే అధికంగా ఈ సారి విగ్రహాలు నిమజ్జనం కోసం వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిర్వాహకులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. భక్తిశ్రద్ధలతో వినాయక పండగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కౌశిక ఐలయ్య, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఏఈ భిక్షపతి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ ప్రవీన్‌కుమార్, ఈఈ హరీష్‌తో తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా షెడ్యూల్డ్ ట్రైబల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎక్సైజ్) నూతన కార్యవర్గం ఎంపిక

తెలంగాణ అధ్యక్షుడిగా అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్
ప్రధాన కార్యదర్శిగా సూపరింటెండెంట్ నవీన్‌కుమార్


ఆర్. కిషన్, అధ్యక్షుడు


నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఆలిండియా షెడ్యూల్డ్ ట్రైబల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎక్సైజ్) కొత్త కార్యవర్గం బుధవారం ఎన్నికైంది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖలో పనిచేసే 336 మంది ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన కొత్త కార్యవర్గాన్ని అబ్కారీ భవన్‌లో ఎన్నుకున్నారు. ఆలిండియా ట్రైబల్ ఎంప్లాయీ అసోసియేషన్ ఎక్సైజ్‌శాఖ తెలంగాణ అధ్యక్షుడిగా రంగారెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్, ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ట్రెజరర్‌గా కె.శ్రీనివాస్, స్టేట్ కోర్డినేటర్‌గా డి.తిరుపతి ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా డిప్యూటీ కమిషనర్ మెదక్ జె. హరి కిషన్ అడ్వైజర్‌గా జాయింట్ కమిషనర్ (డిస్టలరీస్) సురేష్ ఎన్నికయ్యారు. వీరితోపాటు 9 మంది ఉపాధ్యక్షులు, ఏడుగురు జాయింట్ సెక్రటరీలు, ఆరుగురు ఆర్గనైజింగ్ కార్యదర్శులు, 16 మంది ఎగ్జిక్యూటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

దోమల నివారణకు ప్రజల సహకారం అవసరం: జెడ్సీ

ఎల్బీనగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు ప్రజల సహకారం అవసరమని జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ (జెడ్సీ) హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. బుధవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దోమల ద్వారా డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదమున్నదన్నారు. ఇంట్లోని పూల కుండీలు, కూలర్లు, టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, రోలు, సిమెంట్ తొట్టిలు వంటి నీరు నిలువ ఉంటాయన్నారు. వాటిలో నిలువ ఉండే నీటి ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. నీటిలో పెరిగే తేక పురుగులే దోమలుగా వృద్ధి చెందుతాయన్నారు. దోమలు పెరగకుండా చేస్తే దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుండి కాపాడుకోవచ్చన్నారు. అందుకోసం వారంలో ఒక రోజు డ్రై డేగా పాటించి నీటి నిలువలు ఉండకుండా శుభ్రంగా కడగాలని ఆయన సూచించారు. దోమల నుండి కాపాడుకునేందుకు ఇళ్లలో దోమతెరలను వాడాలని దోమలు వృద్ధి చెందకుండా రసాయనాలను వాడాలని ఆయన సూచించారు. సమావేశంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ రజనీ, అసిస్టెంట్ ఎంటమాలజిస్ రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల అభివృద్ధికి కృషి: కొప్పుల

వనస్థలిపురం, ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్ల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ చంద్రపురి కాలనీలో తపోవనం సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సొం త నిధులతో నిర్మించుకున్న సీనియర్ సిటిజన్స్ నూతన భవనాన్ని బుధవారం కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు సొంతంగా సంక్షేమ భవనాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, వేమా రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదిరెడ్డి పాల్గొన్నారు.

కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

- వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పాండురంగాచారి

ఎల్బీనగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): సమగ్ర కుల గణనను తక్షణమే ప్రారంభించి కామారెడ్డి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగాచారి డిమాండ్ చేశారు. బుధవారం కొత్తపేటలోని వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుల గణన ప్రారంభించి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితమవుతుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీ రాములు, సహాయ కార్యదర్శి కొప్పు యాదయ్యలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ఎల్బీనగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి కోరారు. లింగోజిగూడ డివిజన్‌లోని సమతాకాలనీ, మాస్ కాలనీ, షిరిడీ సాయినగర్ తదితర ప్రాంతాలలో ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ స్పెషల్ డ్రైవ్‌లో రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని ఇల్లు, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని కాలనీవాసులకు సూచించారు. నీటి నిల్వలు ఉన్న చోట దోమలు వృద్ధి చెందే ప్రమాదమున్నదన్నారు. ఎంటమాలజీ ఏఈ మన్నామా, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.